## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189




TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | సోమవారం 24 జూన్ 2024 | పేజీలు : 4 వేల : రూ.2


## తిరుమల ఖాళీ నడక భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్..




**మన వార్త** భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం గుడ్‌న్యూస్ చెప్పింది. కాలినడక భక్తులకు దివ్య దర్శనం టోకెన్ల పునరుద్ధరించినట్టు వెల్లడించారు అధికారులు.శ్రీవారి మెట్టు మార్గంలో దివ్య దర్శనం టోకెన్లు పునరుద్ధరణ జరిపారు. టోకెన్ తీసుకున్న భక్తులు 1200 మెట్టు వద్ద కౌంటర్ లో తప్పనిసరిగా టోకెన్ స్కాన్ చేసుకోవాలని నిబంధన విధించారు. లేనిపక్షంలో స్వామివారి దర్శనానికి అనుమతించమని టీటీడీ ప్రకటించింది. గతంలో శ్రీవారి మెట్టు వద్ద టోకెన్లు తీసుకొని భక్తులు వెనక్కి వెళ్ళిపోయే పరిస్థితులు ఉండేవి. దీనిని ఆసరాగా తీసుకుని దళారులు, ట్యాక్సీ డ్రైవర్లు సొమ్ము చేసుకుంటున్నారని గుర్తించిన టీటీడీ ఈఓ శ్యామల రావు, పాత పద్ధతినే అమలు చేయాలని నిర్ణయించారు. శ్రీవారి మెట్టు మార్గంలో ప్రస్తుతం రోజుకు 2500 టోకెన్లతో ట్రైల్ రన్ చేస్తామని వెల్లడించారు. త్వరలో 6వేల టోకెన్లకు పెంచనున్నట్టు సమాచారం. తాజా నిర్ణయంతో దళారులకు చెక్ పెట్టింది తిరుమల తిరుపతి దేవస్థానం.

## ఆంధ్రప్రదేశ్ సర్కారు కీలక నిర్ణయం...




**మన వార్త** ఆంధ్రప్రదేశ్ లో నూతన ప్రభుత్వం పాలనపై దృష్టిపెట్టింది. ఈ క్రమంలోనే మరో శుభవార్త చెప్పింది. ఇప్పటికే మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన పలువురు మినిస్టర్లు తమ శాఖలపై పట్టును పెంచుకునే పనిలో పడ్డారు.తాజాగా ఏపీ ఇంధనశాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్రంలో కొత్తగా 40వేల 336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసే ఫైల్ మీద తొలి సంతకం చేశారు. దీనితో పాటుగా గవర్నమెంట్ ఆఫీసులకు దశలవారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందించే ఫైల్ మీద రెండో సంతకం చేశారు. అలాగే ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద ఇంటింటికీ మూడు కిలోవాట్ల సౌర విద్యుత్ అందించే పథకంపై మూడో సంతకం చేశారు.

## సీఎంను కలిసిన నారాయణపేట కలెక్టర్...



**మన వార్త** నారాయణపేట జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు ఆదేశించారు.ఆదివారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హైదరాబాదులోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

## గల్లీ ఫైటర్ ను కాదు.. కుంభస్థలాన్ని కొడతా...




**మన వార్త** తెలంగాణలో రాజకీయాలు రోజు రోజుకీ ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో.. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ కనీసం ఖాతా కూడా తెరవకపోగా..బీజేపీ మాత్రం అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా 8 ఎంపీ స్థానాలు గెలుచుకుని సత్తా చాటింది. ఈ క్రమంలోనే.. కేంద్రంలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నరేంద్ర మోదీ సర్కార్.. తెలంగాణ నుంచి ఇద్దరికీ కేంద్ర మంత్రి పదవులు కట్టబెట్టారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డికి కీలక మంత్రి పదవి అయిన బొగ్గు, గనుల శాఖ అప్పగించగా.. మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడైన బండి సంజయ్‌కు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## వెల్లుల్లి కారం అంటే నచ్చదా..
### కానీ క్యాన్సర్‌కు మంచి మెడిసిన్ ఇదే!



మన వార్త వేడి వేడి అన్నంలో వెల్లుల్లి కారం పచ్చడి తింటే ఆ టేస్టే వేరు. చాలా మంది ఈ పచ్చడి అంటే ఇష్టం ఉంటుంది. ముఖ్యంగా అమ్మమ్మలు, తాతయ్యలు ఎక్కువగా ఎంతో ఇష్టంగా ఈ వెల్లుల్లి కారం తింటుంటారు. మనల్ని కూడా వెల్లుల్లి తినండి, ఆరోగ్యానికి మంచిదని చెబుతారు. మరీ ముఖ్యంగా జలుబు లేదా జ్వరం ఉన్నప్పుడు మన అమ్మవాళ్లు వెల్లుల్లి కారం తినమని చెబుతారు. ఎందుకంటే దీని తినడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో జలుబు, ఫీవర్ సమస్యల నుంచి బయటపడుతాం. అంతే కాకుండా ఇది రక్తపోటును కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది అంటారు. దీని వలన యాంటీ బ్యాక్టీరియల్ ఉంటాయి. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే పెద్ద వారు బాలింతలకు ఎక్కువగా వెల్లుల్లి కారం పెడుతుంటారు. కానీ కొంత మంది దీనిని తినడానికి ఇష్టపడరు. కానీ దీనిని తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా క్యాన్సర్‌కు బెస్ట్ మెడిసన్ ఇదే అంటున్నారు నిపుణులు. అసలు విషయంలోకి వెళితే.. వెల్లుల్లిలో ఆర్గానో సల్ఫర్ సమ్మేళనం ఉంటుంది. ఇది క్యాన్సర్‌కు కారణమయ్యే హానికర కణాలను నాశనం చేస్తుందంట. రొమ్ము క్యాన్సర్, కడుపు, ఊపిరితిత్తుల?, మెదడు భాగాలకు వచ్చే వివిధ రకాల క్యాన్సర్లను నివారిస్తుంది. అంతేకాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్?ను తగ్గిస్తుంది. గుండె సమస్యలను కూడా దూరం చేస్తుంది. రక్తప్రసరణ మెరుగు పడేలా చేస్తుంది. అంతే కాకుండా బాలింతలు వెల్లుల్లి కారం తినడం వలన వారిలో రోగ నిరోధక శక్తి పెరిగి, ఆరోగ్యంగా ఉంటారు. అలాగే ప్రస్తుతం చాలా మంది బాలింతలు పాలు పడక చాలా ఇబ్బంది పడుతున్నారు. తమ పసిబిడ్డలకు ఫార్ముల మిల్క్ పెడుతున్నారు. అయితే వెల్లుల్లి కారం తినడం వలన పాలు కూడా సమృద్ధిగా పడుతాయంట. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న ఈ వెల్లుల్లి పేస్ట్‌ను రోజూ కాకుండా, వారానికి రెండు సార్లు తీసుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

# గురుకుల టీచర్లకు త్వరలో పోస్టింగ్...



**మన వార్త** గురుకుల విద్యాసంస్థల నుంచి దాదాపు నాలుగు నెలల క్రితం ఉద్యోగ నియామక ఉత్తర్వులు పొందిన సుమారు 8,500 మంది అభ్యర్థులకు అతిత్వరలో పోస్టింగ్‌లు ఇచ్చేందుకు అధికారులు చర్యలు చేపడుతు న్నారు. వచ్చే నెల మొదటి వారంలో వారంతా విధుల్లో చేరే అవకాశాలున్నాయి. ఉద్యోగాలు లభించిన వారిలో ఎక్కువ మంది ఫిబ్రవరిలో నియామక పత్రాలు పొందగా... ఎమ్మె ల్సీ ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో మరికొందరికి నియా మక పత్రాల పంపిణీ నిలిచిపోవడం తెలిసిందే. తాజాగా ఎన్నికల కోడ్ ముగియడంతో పెండింగ్ అభ్యర్థులకు నియా మక పత్రాలు ఇచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. రెండు, మూడు రోజుల్లో వారికి నియామక పత్రాలు అందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత సొసైటీ లు ధ్రువపత్రాల పరిశీలన చేపట్టనున్నాయి. ఇప్పటికే బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి. సైదులు ధ్రువపత్రాల పరిశీలనకు షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 24 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి కూడా ఆ సొసైటీ పరిధిలో ధ్రువపత్రాల పరిశీ లనకు శనివారం షెడ్యూల్ జారీ చేశారు. దీంతో మైనారిటీ, జనరల్, ఎస్టీ గురుకుల సొసైటీలు కూడా షెడ్యూల్ విడుదలకు సిద్ధమయ్యాయి. ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పూర్తయ్యాక పోస్టింగ్‌లు ఇచ్చేందుకు గురుకుల సొసైటీలు వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించాలని నిర్ణయించాయి. పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించేందుకే ఈ దిశగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. జూలై 7 నాటికి ఎస్సీ గురుకుల సొసైటీ పోస్టింగ్ ఆర్డర్లు విడుదల చేయనున్నట్లు ఆ సొసైటీ కార్యదర్శి తెలిపారు. ఇతర గురుకుల సొసైటీలు సైతం అదే తరహా కార్యాచరణ చేపట్టినట్లు తెలుస్తోంది.

## చెత్త నివారణ కోసం మల్కాజ్గిరి
## కార్పొరేటర్ స్పెషల్ డ్రైవ్




**మన వార్త** గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని చెత్త సేకరణ,నిర్వహణ లో ఆదర్శనంగా తీర్చి దిద్దాలన్న లలక్ష్యం తో మల్కాజ్గిరి డివిజన్ ను నమూనా గా తీసుకొని పది రోజుల కార్యాచరణను తయారు చెయ్యడం జరిగింది.ఇందులో భాగంగా మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో డివిజన్ కు సంబందించిన పూర్తి సమాచారంతో , శానిటైజషన్ అడిషనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి, డి.ఈ మాధవి, సూపెర్వైసోర్స్ శ్రీనివాస్,నాగరాజ్ మరియు ఇతర అధికారులతో సికింద్రాబాద్ జోనల్ ఆఫీస్ లో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.రానున్న పది రోజులలో ప్రతి రోడ్డు లో ప్రత్యేక ప్రణాళిక తో చెత్తను సేకరించాలని, అదనపు సిబ్బంది పెట్టాలని, చెత్త కుప్పలని(జి. వి. పి )లేకుండా చెయ్యడం కోసం ప్రజలతో అవగాహనా కార్యక్రమం, ఉదయం, సాయంత్రం రెండు పూటలా చెత్త సేకరణ,తదితర ప్రణాళికలను సిద్ధం చెయ్యడం జరిగింది.

## రాధా గోవింద రథ యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, జూన్ 23(మన వార్త ప్రతినిధి):**
జహీరాబాద్ పట్టణం లో నిర్వహించిన శ్రీ శ్రీ రాధా గోవింద రథ యాత్ర ను ఎమ్మెల్యే మాణిక్ రావు పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో జహీరాబాద్ పురపాలక సంఘం మాజీ చైర్మన్ అల్లాడి నర్సింలు, మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ప్రముఖ వ్యాపార వేత్త అల్లాడి వీరేశం, బీజేపి నాయకులు భాస్కర్, పట్టణ పురః ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం



**వేములవాడ, జూన్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకలాభరణం శ్రీనివాస్ మండల్ కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్నాడి గోవర్ధన్ రెడ్డి జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి సామ తిరుపతిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సంఘ స్వామి ఎంపీటీసీ బొడ్డు రాములు బిసి సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం ఎస్సీ సెల్ అధ్యక్షులు రో%శీ%డి రాజు ఎస్టీ సెల్ అధ్యక్షులు మానుపాటి పరశురాం జిల్లా కార్యదర్శి బాలసాని శ్రీనివాస్ మాజీ ఎదురుగట్ల సర్పంచ్ కరుణాకర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలుక ప్రభాకర్ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల ఎల్ల గౌడ్ జాగిరి సురేష్ చెరుకు శంకర్ బత్తిని ఎల్లాగౌడు జ%శీ%కె సత్తయ్య రమణారెడ్డి హరినందన్ రెడ్డి జగన్ రెడ్డి పుల్లూరి రమేష్ సుద్దాల కైలాసం కొంపల్లి శ్రీకాంత్ రోమాల ప్రవీణ్ భూమయ్య విక్కుర్తి రాజు విక్కుర్తి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసినారు.

## రాజన్నను దర్శించుకున్న హై కోర్టు జడ్జి..



**వేములవాడ, జూన్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని తెలంగాణ హైకోర్టు జస్టిస్ సూరేపల్లి నందా ఆదివారం దర్శించుకున్నారు. అంతకుముందు జడ్జి కి ఆలయాచకులు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు . కోడె మొక్కులు చెల్లించుకున్నారు .అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఇక్కడ జిల్లా జడ్జి ప్రేమలత, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి సుజనపాల్గొన్నారు ఆర్డిఓ రాజేశ్వర్, డి.ఎస్.పి నాగేంద్ర చారి, ఆలయ ఈవో రామకృష్ణ, ఏఈఓ బీ శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళులు



**శంకరపట్నం,జూన్ 23(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనీల్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్,శక్తి కేంద్ర ఇన్చార్జులు పల్లె శివారెడ్డి,రాసమల్ల శ్రీనివాస్, బొజ్జ సాయి ప్రకాష్ వడ్లకొండ రాజేందర్ ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు, బిజిలి సారయ్య,శివ,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన వేములవాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్



**వేములవాడ, జూన్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా వచ్చిన సందీప్ కుమార్ ఝూ ను ఆదివారం శ్రీ వేములవాడ ఈ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయ అతిథి గృహం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్ ను పరిచయం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు రాకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుంది



**–డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**

**గజ్వేల్ జూన్ 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
రాష్ట్రంలో రూ రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లోని స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీకి కాంగ్రెస్ కట్టుబడి అమలు చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా నిలుస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు స్పష్టం చేశారు. రుణమాఫీతో రాష్ట్రంలో 46 లక్షల కుటుంబాలకు ప్రయోజనం జరుగుతుందని, ఇది కిసాన్ న్యాయ సంకల్పాన్ని నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక అడుగు వేసిందని తెలిపారు. వరంగల్ వేదికగా ప్రకటించిన పంట రుణమాఫీ వర్తింపజేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉందామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, సర్దార్ ఖాన్, నాయకులు సుభాష్ చంద్రబోస్, గంగిశెట్టి రాజు, సమీర్, గాడిపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జగ్గయ్యగారి శేఖర్, మల్యాల భద్రయ్య, శివారెడ్డి, అంజాద్ పాషా, ఇక్బాల్ , బలరాం, నందకిషోర్, యాదగిరి, రమేష్ గౌడ్, నేత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు అన్నదానం..



**వేములవాడ, జూన్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1154 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు, అన్నార్తులకు అన్నదానం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి సాధన రావు ప్రశాంత్ రావు దంపతులు, మరింగంటి మాధవి గిరిధరా చార్య దంపతులు, వాసాల భూలక్ష్మి రవీందర్ దంపతులు, కొమ్మ ప్రకాశం కుటుంబ సభ్యులు మీడియా మిత్రుడు జిల్లా రమేష్ దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, నాగుల చంద్రశేఖర్, ప్రతాప నటరాజు, పాత సంతోష్, గుమ్మడి కుమార్, నంది సాయి కుమార్, సగ్గు రాహుల్, పిట్టల రాజ్ కుమార్, ఏలేశ్వరపు సాయినాథ్, జువ్వాడి ప్రశాంత్ రావు కుటుంబ సభ్యులు మరియూ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక..



**వేములవాడ, జూన్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ వేములవాడ రాజన్న ఆలయం.. పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, వేములవాడలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఆలయ ఈఓ, అధికారులతో కలిసి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా విప్, కలెక్టర్ స్వామివారి ఆలయానికి వెళ్ళగా, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారిద్దరూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్, కలెక్టర్కు ఆశీర్వచనం అందజేశారు.అనంతరం విప్ మాట్లాడారు. గతంలో సమీక్షించిన పనులను త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నటరాజ విగ్రహం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు.లినూతన గదుల నిర్మాణంలిరాజరాజేశ్వర స్వామి వారికి భక్తుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం నూతన వసతి గృహాల నిర్మించాలని ఆదేశించారు.గుడి చెరువులో 100 గదుల నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ సమీపంలో గదుల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించి అందుకు స్థల పరిశీలన చేశారు. పోచమ్మ ఆలయ నిర్మాణం పనుల్లో వేగం పెంచాలని సూచించారు.వేములవాడ రెండో బై పాస్ లో 60 స్టాల్స్‌లివేములవాడ రెండో బై పాస్ రోడ్డు లో రూ. 70 లక్షలతో 60 స్టాల్స్ నిర్మించనున్నమని విప్ తెలిపారు. కూరగాయల విక్రేతలుకు అనువుగా ఉండేలా ఈ పనులు చేపట్టనూనమని వీవరించారు. లిరోడ్డు విస్తరణ ప్రత్యేక ప్రణాళిక వేములవాడ పట్టణ ప్రజ లతో పాటు రాజన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా వేములవాడ మూలవాగు బ్రిడ్జి తో పాటు బ్రిడ్జి నుండి గుడి ముందర వరకు మొదటి ఫేజ్ లో రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని సూచించారు.రోడ్డు విస్తరణతో పాటు మూలవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు.మురుగు నీరు చేరకుండా చర్యలు వేములవాడ గుడి చెరువు, మూలవాగు లో పట్టణంలోని మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని విప్ సూచించారు. చెక్కపల్లి క్రాస్ రోడ్, రెండో బైపాస్ రోడ్డులోని పార్క్ వద్ద మూలవాగులో కలుస్తున్న మురుగు నీటిని విప్, కలెక్టర్, అధికారులు పరిశీలించారు. పిల్ల కలువల ద్వారా గుడి చెరువు లో మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని, ఎస్ టీ పీ ప్లాంట్ నిర్మించి, నీటిని శుద్ధి చేసి వదలాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఈఓ రామకృష్ణ, ఆలయ ఈఈ రాజేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎంఎస్, ఐఎన్టియుసి నుండి సిఐటియు లో చేరిన కార్మికులు



**జహీరాబాద్, జూన్ 23( మన వార్త ప్రతినిధి):**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమ లోని టిఎంఎస్, ఐఎన్టియుసి యూనియన్లలో ఉన్న చురుకైన కార్మికులు సిఐటియు లో చేరినట్లు క్లస్టర్ కన్వీనర్ ఎస్ మహిపాల్ మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. మెరుగైన వేతన ఒప్పందం, కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత సిఐటియు తోనే సాధ్యమని భావించి తమ యూనియన్ లో చేరినట్లు తెలిపారు. కలిసి వచ్చిన కార్మికులకు సిహెచ్ రాములు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారని, మరోసారి మహీంద్రా అండ్ మహీంద్రా లో ఎర్రజెండా ఎగరేయాలని, మంచి వేతన ఒప్పందం, సౌకర్యాలు సాధించుకోవాలని కార్మికులకు రాములు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో లో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నట్లు తెలిపారు.

## రైతు రుణమాఫీ కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయం



**–రాథోడ్ వినోద్ కుమార్**

**జహీరాబాద్, జూన్ 23(మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణ మాఫీ పై తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైన దని కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వినోద్ రాథోడ్ అన్నారు. ఆదివారం రాథోడ్ వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ 12 డిసెంబర్ 2018 నాటి నుంచి 9 డిసెంబర్ 2023 వరకు తెలంగాణ రాష్ట్రం లోని వ్యవసాయ రైతులు తీసుకున్న రుణాలను 15 ఆగస్టు లోపే రెండు (2) లక్షల రూపాయల వరకు మాఫీ చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం రైతుల కుటుంబా ల్లో సంతోషాన్ని నింపిందని అన్నారు. ఈ సందర్భంగా రాథోడ్ వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగానే ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణాన్ని అధికారంలో వచ్చిన కొద్దీ రోజుల్లోనే మాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు నిదర్శనం అన్నారు.

## చెబర్తి లో ఘనంగా బొడ్రాయికి ప్రత్యేక పూజలు



**గజ్వేల్ జూన్23 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో గ్రామంలోని బొడ్రాయికి గుర్తు తెలియని వాహనం డీ కొట్టడంతో శిధిలావస్థకు చేరింది గ్రామస్థుల ఆధ్వర్యంలో బొడ్రాయి పునర్నిర్మాణం చేసి అనంతరం పాలాభిషేకం, పంచామృత అభిషేకం, గ్రామస్థులు అందరూ కలసి జలాభిషేకం చేయడం జరిగింది. శివ సత్తులతో,బైండ్ల ,పంబాల,గ్రామస్తుల అందరి సమక్షంలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేయండం జరిగింది. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో,అష్టైశ్వర్యాలు ,కలిగి ఉండాలని గ్రామస్తులు గ్రామ దేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అశోక్ తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, నాయకులు గ్యార మల్లేష్, శ్రీశైలం, నరేష్,నవీన్,బబ్బురి రాములు, పొయిల. మల్లేష్,జయరాం, జాలని బాల నరసయ్య, తోట ఆంజనేయులు,చంద్రం,శ్రీనివాస్, ఓంకార్ , తోట కిష్టులు,లక్ష్మణ్,బలరాం, కొండ యాదగిరి, గాలేష్,వెంకటేష్,కనకయ్య, రాజు,మహేష్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు గనులవేలం పాటలు సరి కాదు

**–ఐ ఎన్ టి సి బి పి ఎల్ రీజియన్ అధ్యక్షుడు ఖంపెల్లి సమ్మయ్య**



**మంచిర్యాల జూన్ 23 ( మన వార్త ప్రతినిధి )**

సింగరేణి సమస్త అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎప్పుడు అండగానే ఉంటుందని కార్మిక హక్కుల సాధన కోసం ఎల్లవేళలా తమ యూనియన్ కృషి చేస్తుందని ఐఎన్టియుసి బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు కామ్పల్లి సమ్మయ్య ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్యలు తెలిపారు. ఆదివారం స్థానిక ఐ ఎన్ టి సి కార్యాలయంలో నిర్వహించిన మందమరి ఏరియా ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 60 పైగా వేలంపాటలు వేయడం సరికాదని మండిపడ్డారు .వేలం పాటలు వేయడం అంటే పెట్టుబడుదారులకు లాభం చేకూర్చడమేనని ఆరోపించారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఇస్తా రాజ్యాంగ వ్యవహరిస్తే రాహుల్ గాంధీ నీతితోలోని ప్రతిపక్షం గట్టిగా పోరాడుతుందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఇప్పటికే బీహార్లో నీటికి సంబంధించి పేపర్ కుంభకోణం జరిగిన విషయాన్ని రాహుల్ గాంధీ లేవనెత్తడంతో విద్యార్థులకు నష్టం జరగకుండా పోరాడితే దీనిపై విచారణ చేపట్టారని తెలిపారు. తెలంగాణకు సంబంధించి ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి కోయగూడెం మందమరి కి సంబంధించి కేకే 6 తోపాటు శ్రావణపల్లి బ్లాకులనుష సింగరేణికే కేటాయించాలని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాల మూలంగా సింగరేణి సమస్త కోలుకోలేని విధంగా దెబ్బతిందని మండిపడ్డారు. ఇటీవల జరిగినటువంటి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి పూర్తిగా సీట్లు తగ్గాయని కూటమితోనే మళ్లీ మోడీ అధికారం చేపట్టాడని పేర్కొన్నారు. ప్రజా రైతు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను పూర్తిగా తమ అధినేత రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తూ పోరాటాలు చేపడుతూనే ఉన్నారని పేర్కొన్నారు. సింగరేణికి బొగ్గు బ్లాగులు కేటాయించి వరకు పోరాటాల కొనసాగుతాయని తెలిపారు. ప్రతి నాయకుడు కార్యకర్త కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేయాలన్నారు. వారి పరిధిలో పరిష్కారం కానీ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. తమ యూనియన్ ఎల్లప్పుడు కార్మికులకు అండగానే ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి జిల్లా అధ్యక్షుడు రామిశెట్టి నరేందర్. సీనియర్ నాయకులు మిట్ట సూర్యనారాయణ. పుల్లూరు లక్ష్మణ్. పానుగంటి వెంకటస్వామి. అన్ని గనుల డిపార్ట్మెంట్ల ఫిట్ కార్యదర్శిలు పాల్గొన్నారు.



# మూడు నెలల నుండి వెలగని వీధి దీపాలు



**శంకరపట్నం,జూన్ 23(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామంలో గత మూడు నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని 9వ వార్డు పరిధిలో రాత్రి పూట వీధిదీపాలు వెలగడం లేదని ఎన్నిసార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడంలేదని తెలిపారు.రాత్రింబవళ్ల తిరగాలంటే ఇబ్బందిగా మారిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేల చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రతాప రామక్రిష్ణ ను పరామర్శించిన బండి సంజయ్



**చందుర్తి ,జూన్ 23 ( మన వార్త ప్రతినిధి ముఖేష్ )**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం రాజన్న సిరిసిల్ల బీజేపీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణను పరామర్శించారు. ఇటీవల సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చేరి గుండె ఆపరేషన్ చేయించుకున్న ప్రతాప రామక్రిష్ణ మియాపూర్ లోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రతాప రామక్రిష్ణను కలిసిన బండి సంజయ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బండి సంజయ్ తోపాటు వారణాశిలోని కాశీవిశ్వనాథ ఆలయ ప్రధాన పూజారి శ్రీకాంత్ మిశ్రా గురూజీ, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, జె.సంగప్ప తదితరులు ప్రతాప రామక్రిష్ణను కలిసిన వారిలో ఉన్నారు.

# కాలుష్య పోరాటానికి సిద్ధమైన గ్రామస్తులు



**పటాన్‌చెరువు,జూన్ 23 ( మన వార్త ప్రతినిధి):**

జిన్నారం మండలం కాజిపల్లి గ్రామంలో కాలుష్యంపై పోరాటం కమిటీ ఏర్పాటు చేశామని గ్రామస్తులు రమాకాంత్ తెలిపారు ఈ సందర్భంగా రమాకాంత్ మీడియాతో మాట్లాడుతూ కాలుష్యం నుండి గ్రామాలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ పోరాటానికి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు పలకాల్సిందిగా కోరారు పర్యావరణాన్ని రక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని కాలుష్య నివారణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఈవో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తామని అన్నారు కాలుష్యం బారి నుండి గ్రామాన్ని కాపాడుకుంటామని భావితరాలను దృష్టిలో పెట్టుకొని ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు ఈ పోరాటానికి మద్దతు పలికిన చుట్టుపక్కన ఉన్న గ్రామస్తులు కాలుష్యంపై పోరాడడానికి కాలుష్య పరిశ్రమలు మాకొద్దు అంటూ గ్రామస్తులు నినాదాలు చేశారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...



**భూపాలపల్లి, జూన్23(మనవార్త ప్రతినిధి )**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రైతును రాజును చేయడమే లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ నిర్ణయాన్ని హర్షిస్తూ భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంతో పాటు భూపాలపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సీఎం రేవంత్ రెడ్డి ప్లెక్సీ కి పాలాభిషేకం చేయగా, ఇట్టి కార్యక్రమాలల్లో డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని సీఎం ప్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రైతును రాజును చేయడమే లక్ష్యమని, అప్పుల్లో ఉన్న రైతులకు ఈ రుణమాఫీ ఎంతో మేలు చేస్తుందని అన్నారు. భూపాలపల్లి సుభాష్ కాలనీ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముస్లిం మైనార్టీ సోదరుల కొరకు రూ. 15 లక్షలతో నూతన మసీదు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జీఎస్సార్ టెంకాయ కొట్టి, గడ్డపారతో మట్టి తవ్వి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ వెంట పలువురుప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# ఏటా ముంపుకు గురవుతున్న

# హౌసింగ్ బోర్డు కాలని..



–వర్షాకాలం వచ్చిందంటే భయం తో బ్రతుకుతున్న కాలని వాసులు...

–బారి వర్షాలకు ఏటా నిటమునుగుతున్న హౌసింగ్ బోర్డు కాలనీ...

–అధికారుల హడావిడి ,పరిష్కారం శూన్యం...

–ఈ కాలని పై ఎందుకు చిన్నచూపు...

–శాశ్వత పరిష్కారానికి మొక్షం ఎప్పుడో...




**జమ్మికుంట, జూన్ 19( మన వార్త ప్రతినిధి):**

వర్షాకాలం అంటేనే కాలని కాలని వాసులకు దడ పుడుతోంది.కంటిమీద కునుకు లేకుండా పోతుంది. ఏటా ముంపుకు గురవుతుంది కాలని అది ఎక్కడొకాదు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ భారీ వర్షం వచ్చిందంటే నిటమునుగుతుంది. వర్షాకాలం గడిచే వరకు బీక్కు బిక్కు మంటూ కంటిమీద కునుకు లేకుండా కాలం వెల్లదీస్తున్నారు కాలనీ వాసులు.రెండు సంవత్సరాల క్రితం ఉపఎన్నికల సమయంలో వర్షానికి కాలనీ నిటమునిగింది. ఆ సమయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కాలనీవాసుల వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చారు.కాలనిని సందర్శించి పరిష్కారం చేస్తామని మాటిచ్చి ఓట్లు వేయించుకుని, ఎన్నికల తర్వాత కాలనీవైపు కన్నెత్తి చూడలేదు ప్రజాప్రతినిధులు.నిరుడు వర్షా కాలంలో సైతం కురిసిన బారి వర్షాలకు కాలనీ మరోమారు నీట మునిగింది. అప్పటి అధికారులు కలెక్టర్ గోపీ, ఆర్డీవో హరి సింగ్, సీపీ అధికారులు హడావిడిగా కాలానిని సందర్శించి పరిష్కారం చేపడతామని హామీ ఇచ్చి వెళ్ళారు. కాని కాలని ఎక్కడ వేసిన గొంగళి అనే చందంగా వుంది.



**ఆరేళ్లలో మూడుసార్లు మునక..** 2018, 2021 ,2023 సంవత్సరాల లో వచ్చిన భారీ వర్షానికి హౌసింగ్ బోర్డ్ కాలనీ నీట మునిగింది. కాలనీలోని వరద నీటిని మళ్లించేందుకు 2020లో వరద కాలువ నిర్మించారు.అది ఏమాత్రం సరిపోవటం లేదు. 2021హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో కురిసిన భారీవర్షానికి హౌసింగ్ బోర్డ్ కాలనీ మరోసారి నీట మునిగింది.సమయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అప్పుడున్న కలెక్టర్ శశాంక, తదనంతరం వచ్చిన కలెక్టర్ అధికార యంత్రాంగం మొత్తం కదలివచ్చి కాలనీని పరిశీలించారు. వరదనీటికి శాశ్వత పరిష్కారం చేపడతామని హామీ ఇచ్చారు. 53 లక్షలతో మరో వరద కాలువ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఒక కుటుంబానికి మూడు వేల రూపాయలు నష్ట పరిహారం అందించారు.ఎన్నికలు ముగిశాక కాలనీని, కాల్వ నిర్మాణం విషయాన్ని మరచిపోయారు.**పట్టించుకున్న పాపాన పోలేదు...** వర్షాకాలం వచ్చిందంటే భయంతో గడపాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం కురిసింది అంటే కంటిమీద కునుకు లేకుండా పోతుందని ఆ సమయంలో కరెంటు తీసేస్తున్నారని, రాత్రి వేళలో వరద వచ్చేది తెలియడం లేదని, పిల్లాపాపలతో బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు అరచేతులలో పెట్టుకొని తెల్లవారు జాగారం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నాయకులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. వరద వచ్చి ఇల్లు నీట మునిగి ఇంటిలోని వస్తువులు నిత్యావసర సరుకులు తడిసి ముద్దయ్యాక అధికారులు నాయకులు వచ్చి ఆది చేస్తాం ఇది చేస్తామని చెప్పి ముఖం చాటేస్తున్నారు. వుడతా భక్తిగా నష్టపరిహారం అందించి చేతులు దులుపుకుంటున్నారు.శాశ్వత పరిష్కారం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**వార్డు వసూలు...** ప్రతిసారి వర్షాకాలంలో భారీ వర్షాలతో హౌసింగ్ బోర్డు కాలనీ నిటమునుగితుండటంతో శాశ్వత పరిష్కారం చేయాలని ఉన్నతాధికారులకు ఎమ్మెల్యేలకు మంత్రులకు ఎమ్మెల్సీలకు కలెక్టర్లకు వినతి పత్రాలు అందించామని తెలిపారు.కాలనీ నీట మునిగిన ప్రతిసారి అధికార యంత్రాంగం, నాయకులు వచ్చి చూసి పరిష్కారం చేస్తామని హామి ఇచ్చి వెళ్తున్నారు కానీ పరిష్కారం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుడు వర్షా కాలంలో సైతం కురిసిన బారి వర్షాలకు కాలనీ మరోమారు నీట మునిగింది.అప్పటి అధికారులు కలెక్టర్ గోపీ, ఆర్డీవో హరి సింగ్, సీపీ అధికారులు హడావిడిగా కాలానిని సందర్శించి పరిష్కారం చేపడతామని హామీ ఇచ్చి వెళ్ళారు. కాలనీ మునకకు గురైన ప్రతిసారి అధికారులు, ప్రజాప్రతినిధులు రావడం వెళ్ళడం వర్షా కాలం ముగియడంతో మరచిపోవడం జరుగుతుంది. పరిష్కారం మార్గం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ వర్షాకాలం వచ్చింది వర్షాలు పడటం మొదలైంది బారి వర్షం కురిస్తే ఎప్పుడు ఎం జరుగుతుందో అని కంటిమీద కునుకు పడడంలేదని ఆందోళన చెందుతున్నారు. అధికారులకు నాయకులకు ఈ కాలని మీద ఎందుకు చిన్నచూపు అని ప్రశ్నిస్తున్నారు. ప్రతీ వర్షాకాలం వర్షాలకు కాలని మునిగి నష్టపోవాల్సిందేననా అని ప్రశ్నిస్తున్నారు.ఎన్నాళ్ళు ఈ వేదన దీనికి మోక్షం లేదా అని అధికారులను నాయకులను అడుగుతున్నారు.